## జాతీయ పురస్కారాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామివివేకానంద, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి ఉత్స వాల సందర్భం గా స్వచ్ఛందసంస్థ ద్వారా జాతీయ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని, ఈ నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్య నిర్వహణ కమిటీ చైర్మన్, డాక్టర్ వలబోజు మోహన్‌రావు, కన్వీనర్, పొన్నెకంటి శ్రీనివాసాచారి కోఆర్డినేటర్, డాక్టర్ వేముల తిరుపతిరెడ్డిలు శనివారం విడుదలచేసిన ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ ఐకాన్ పురస్కారం, స్పోర్ట్స్ ఇండియన్ ఐకాన్ పురస్కారం, యూత్ ఇండియన్ ఐకాన్ పురస్కారం, ఉమెన్ ఇండియన్ ఐకాన్ పురస్కారం, భారత స్ఫూర్తికిరిటీ పురస్కారం, నటరాజ పురస్కారం, మహానంది పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## నేడు ఆర్పిఎల్ ఆటగాళ్ల వేలం...

**-టైటిల్ స్పాన్సర్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి నిర్వాహకులు ఉమామహేశ్వర్, బసన్నపల్లి మల్లేశం**

**రామయంపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

ఆర్‌పిఎల్ నాలుగవ సీజన్ సంబరాలు ప్రారంభమయ్యాయని, రామాయంపేట ప్రీమియర్ లీగ్ నాలుగవ సీజన్‌కు సంబంధించి ఆటగాళ్ల వేలం ఆదివారం రామయంపేట ప్రగతి రిసార్ట్స్‌లో జరగ నున్నట్లు నిర్వాహకులు ఉమామహేశ్వర్, బసన్నపల్లి మల్లేశంలు తెలిపారు. శనివారం ప్రగతి రిసార్ట్స్‌లో వారు మాట్లాడుతూ ఈసారి కూడా టిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారని, ఆర్పిఎల్ 4 టోర్నీని కంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్పిఎల్‌గా పిలవడం జరుగుతుందన్నారు. వచ్చే సంక్రాంతి సందర్భంగా జనవరి 10 నుండి జనవరి 20 వరకు టోర్నీ జరుగుతుందన్నారు. ఆదివారం జరిగే వేలంలో ఎనిమిది ఫ్రాంచైజీలు పాల్గొంటా రన్నారు. ఆర్పిఎల్‌లో ఆడడానికి 180 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరందరూ ఆర్పిఎల్ వేలంలో అందుబాటులో ఉంటారని నిర్వాహకులు తెలిపారు.

# మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

**-జిల్లా కలెక్టర్ కె.హైమావతి**



పర్యటనకు వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

మహిళలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్చుకొని ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచిం చారు. వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్స హించడం, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ పరిశీలనకు నాబార్డు ఆర్థిక సహకారంతో సొసైటీ ఫర్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ పీపుల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లాలోని జిల్లా సమాఖ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు 25 మందిని మహారాష్ట్రలోని నాసిక్‌లోగల సయ్యాద్రి ఫామ్స్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు మూడు రోజుల టూరులో పర్య టించనున్న బృందం వాహనాన్ని జిల్లా కలె క్టరేట్‌లో కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ కె.హైమావతి మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులకు ఇదొక సువర్ణ అవకాశం అని నాసిక్‌లోగల సయ్యాద్రి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ రైతు ఉత్పత్తిదారుల సమైక్య ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కె టింగ్ చేసి ఆర్థికంగా ఎలా విజయం సాధించారో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రతి విషయాన్ని క్షుప్తంగా నేర్చుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో కలెక్టర్ కె.హైమావతితో పాటు అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్‌డిఎపిడి జయదేవ్ అర్య, ఎల్‌డిఎం హరిబాబు, అదనపు డిఆర్డీఓ సుధీర్‌బాబు, డిపిఎం వాసుదేవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక తది తరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పుష్కర బ్రహ్మోత్సవాలకు ఎంపి రఘునందన్‌రావుకు ఆహ్వానం



ఎంపి రఘునందన్‌రావుకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న దృశ్యం

**రామాయంపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

రామాయంపేట పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం ప్రథమ పుష్కర బ్రహ్మోత్స వాల సందర్భంగా దేవాలయ నిర్వాహకులు మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్‌రావును కలిసి ఉత్స వాలకు రావలసిందిగా ఆహ్వానం పలికారు. శనివారం బిజెపి సీనియర్ నాయకుడు పంజ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ నిర్వాహకులు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావును కలిసి ఆహ్వానపత్రిక అందించారు. అయ్యప్పస్వామి దేవాలయం ప్రథమ పుష్కర బ్రహ్మోత్స వాల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరడం జరిగిందని నిర్వాహకులు దోమకొండ చిన్న (రేణుక) శ్రీనివాస్, దామరచెరువు మాజీ సర్పంచ్ పడాల శివకుమార్‌గురుస్వామి, దమ్మయ్యగారి భానుచందర్‌గురుస్వామి, బండారి మధుగౌడ్ స్వాములు తెలిపారు.

## శంకర్‌గౌడ్‌ను అభినందించిన మధ్యప్రదేశ్ క్రీడాశాఖామంత్రి




కరాటే మాస్టర్ శంకర్‌గౌడ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న మధ్యప్రదేశ్ మంత్రి

**సదాశివపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పోటీలకు వెళ్లిన గ్రూపుకు శంకర్‌గౌడ్ ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీలలో రాష్ట్రానికి మూడు కాంస్య పతకాలు, ఒక రజత పతకం లభించాయి. టీమ్‌ను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను శంకర్‌గౌడ్‌కు ఆ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా జ్ఞాపికను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడుతూ, నా ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ పోటీలలో రాష్ట్రానికి అందులో సదాశివపేటకు పతకాలు రావడం నాకు చాలా ఆనందంగా ఉందని, ఇందుకు సహకరించిన నా టీమ్‌కు, నాపై నమ్మకం ఉంచి, నాతోపాటు విద్యార్థినులను పంపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని శంకర్‌గౌడ్ అన్నారు.

## 22న ప్రజావాణి రద్దు -జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా కలెక్టరేట్‌లో ఈనెల 22న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిర్వహించడంలేదని జిల్లా కలెక్టర్ కె.హైమావతి శనివారం తెలిపారు. 22న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేసినందున జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్‌కు ఎవరూ రాకూడదని తిరిగి వచ్చే సోమవారం నుంచి యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

**-పార్టీ బీఫాంలపై ఓడిన అభ్యర్థుల చూపు...**

**-ఓడిన సానుభూతితో సీటును రాబట్టుకునే యత్నం..**

## పంచాయతీ పోతే పోనీ.. వచ్చే పరిషత్ ఎలక్షన్ ఉందిగా..

**టేక్మాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త:**

స్థానిక ఎన్నికలల్లో ఓటమి చవిచూసిన కొందరు నాయకులు తిరిగి జిల్లా పరిషత్, మండల పరిషత్ స్థానాలపై దృష్టి మరల్చారు. అధిష్ఠానం అవకాశం ఇస్తే తిరిగి పోటీ చేస్తానంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రాగానే ఆయా పార్టీల నుంచి వలసవచ్చిన నాయకులు సైతం బరిలో ఉంటామని భీష్మించుకు కూర్చోవడంతో కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల కుంపటిగా మారి రచ్చకెక్కుతోంది. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చాలా పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే పోటాపోటీగా నిలబడడం ఇందుకు నిదర్శనమని అనుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీలో రెబెల్ అభ్యర్థులుగా ఉన్నారని స్థానికమంత్రి దామోదర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని సీనియర్ కార్యకర్తలు భోరున విలపిస్తున్నారు. సర్పంచ్ స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు ఇక పరిషత్ ఎన్నికల వైపు ముగిసిన పంచాయతీ ఎన్నికల పోరులో ఓడిపోయిన అభ్యర్థులు ఎంపిటిసి స్థానాలపై దృష్టి సారించనున్నారు. పరిషత్ ఎన్నికలు కూడా త్వరలోనే జరుగుతాయన్న ప్రచారం జరుగుతుంది. రెండు నెలల కిందట పరిషత్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంచేస్తుండగా కోర్టు ఆదేశాలతో నిలిచిపోయింది. పంచాయతీలో పోటీచేసి ఓడిన అభ్యర్థులు ఎంపిటిసి స్థానాల వైపు దృష్టి సారించనున్నారు. ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ మళ్లీ కొత్తగా తయారుచేయాలి. అక్టోబరుకు ముందు రూపొందించిన రిజర్వేషన్లన్నీ తారుమారు కానున్నాయా..? అనే ఆలోచనలో పడ్డారు. టేక్మాల్ ఎంపిడిఓ రియాజోద్దిన్‌ను ఈవిషయమై ప్రభాతవార్త పలకరించగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన ఆదేశాలు రాలేదని, వస్తే ప్రక్రియ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## పిల్లల భద్రత, రక్షణపై అవగాహన

**-ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**

**సదాశివపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

శనివారం సదాశివపేట పట్టణంలోగల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పిల్లల భద్రత, రక్షణ, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించిన అవగా హన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయసు నుంచే సరైన అవగాహన కల్పిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. పిల్లలకు రహదారి భద్రత, ఇంటి వద్ద భద్రత, అపరిచితుల నుంచి జాగ్రత్తలు, సైబర్ భద్రత, అత్యవసరపరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. నిపుణుల ఈ అవగాహనా కార్యక్రమంలో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా పిల్లలు భద్రతపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఆచరణాత్మక జ్ఞానం పొందారని ఎస్సై కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయసుధ, డిసిపిఓ రత్నయ్య, ఓఎస్సి అవగాహన ఆఫీసర్ కల్పన, సఖి ప్రోగ్రాం ఇంచార్జ్ భానుప్రియ, ఐసిడిఎ సూపర్వైజర్ మాలవ్య, పాఠశాల టీచర్స్, సిఆర్పిలు రాజేశ్వర్, సరస్వతి, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం మరచిన ముఖ్యమంత్రి

**-రాష్ట్రం దుర్భిక్షంలో ఉంటే సింగరేణి నిధులతో సిఎం ఫుట్‌బాల్ మ్యాచ్!**

**-మాజీ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు**




గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచులను సన్మానిస్తున్న హరీష్‌రావు

**జోగిపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

ఒకవైపు రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం తన మనుమడికోసం సింగరేణి సొమ్ముతో ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడటం సిగ్గుచేటని రాష్ట్ర మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. శనివారం అందోలు శివారులోని ఓ ఫంక్షన్‌హాలులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన, గెలుపొందిన వార్డుసభ్యులు, సర్పంచులకు నిర్వ హించిన సన్మానసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎస్ఆర్ నిధులను దుర్వినియోగం చేసి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అదే తమ ప్రభుత్వం హయాంలో కెసిర్ సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఎన్నికలంటే భయ మని, అందుకే ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలు పెట్టడానికి రేవంత్‌రెడ్డి జంకుతున్నారని విమర్శించారు. గతంలో తమ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలోనతొంబైశాతం స్థానాలను తామే గెలుపొందామని, కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు నలభైశాతం సీట్లను గెలుపొందినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పనితీరు ఏ ఒక్కరంగంలో కూడా సరిగాలేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చే పరి స్థితి లేనేలేదని, ఈ విషయం ప్రజలకు ఈ పాటికే అర్థమైపోయిందని అన్నారు. రాబోయేది మళ్ళీ కెసిఆర్ హయాంలో తమ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తంచేశారు. అప్పటివరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇప్పుడు గెలుపొందిన ప్రజాప్రతినిధులు ఎప్పుడూ ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం గెలుపొందిన బిఆర్ఎస్ వార్డుసభ్యులు, సర్పంచులకు సన్మానం చేశారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మాట్లాడుతూ ఇకముందు జరగబోయే ఎన్నికల్లో అందోలులో అత్యధిక స్థానాలు గెలుపొందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, నారాయణ, సార శ్రీధర్, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కలుషితం అవుతున్న మల్లన్న చెరువు

**కొమురవెల్లి, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయ సమీపంలో ఉన్న మల్లన్న చెరువు డ్రైనేజీ నీరు కలవడంతో పూర్తిగా కలుషితమవుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.2 కోట్లతో మల్లన్న చెరువును సుందరీకరణ చేయడంతో పాటు తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలతో నింపడం జరిగిందన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని గృహాల ద్వారా వస్తున్న డ్రైనేజీ నీరు నేరుగా మల్లన్న చెరువులో కలుస్తుండ డంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న మల్లన్నజాతర సమీపిస్తున్నప్పటికీ, సమస్యపై ఆలయ అధికారులుగాని గ్రామ పంచాయతీ అధికా రులుగాని పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. మల్లన్నజాతరకు ప్రజలు, భక్తులు పెద్దసంఖ్య లో వచ్చే సమయంలో ఇంలాటి పరిస్థితులు ప్రజా రోగ్యానికి ముప్పుగామారే అవకాశం ఉందన్నారు. అధికారులు మల్లన్న చెరువును పరిశీలించి డ్రైనేజీ నీరు చెరువులో కలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని శుద్ధిచేసిన స్వచ్ఛమైన నీటిని భక్తులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

## అక్రమంగా నిల్వచేసిన ఇసుక కుప్పలు సీజ్

**-మంజీరానదీగర్భం నుండి ఇసుక తరలింపు**

**-శివంపేట గ్రామ శివారులో అక్రమార్కుల నిర్వాకం**



అక్రమ ఇసుక కుప్పలను సీజ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

**చౌటకూరు, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

చౌటకూరు మండలం శివంపేట గ్రామ శివారులో బీరు పరిశ్రమ వెనుక వైపున అక్రమంగా నిలువ చేసిన ఇసుక కుప్పలను శనివారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. సమీపంలోని మంజీరానది నుండి కొందరు అక్రమార్కులు నదీగర్భం నుండి ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే బీరు ఫ్యాక్టరీ వెనుక ప్రాంతంలో ఇసుక కుప్పలు నిలువ ఉన్నాయన్న సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ నామాల కిష్టయ్య రెవెన్యూ సిబ్బందిని వెంట బెట్టుకుని దాడులు చేశారు. అక్కడ రెండు మూడు చోట్ల ఇసుక నిల్వలు ఉండడంతో వాటి చుట్టూ ముగ్గు పోసి సీజ్ చేశారు. నదీతీరం వెంబడి ఇసుక వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కిష్టయ్య హెచ్చరించారు. శివంపేట, సరాఫ్‌పల్లి గ్రామాలలో నిలువ చేసిన ఇసుకను రెండు మూడు రోజుల్లో వేలం పాట వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ బీరువా ప్రమోద్‌కుమార్, జిపిఓ ఈశ్వర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో ప్రతిభ చూపిన విద్యార్థులు

**నర్సాపూర్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

గణిత ప్రతిభ పరీక్ష పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని మండలవిద్యాధికారి తారాసింగ్ అన్నారు. శనివారం తెలంగాణ గణితవేదిక (టిఎంఎఫ్) నర్సాపూర్ మండలశాఖ ఆధ్వర్యంలో మండలస్థాయి గణిత ప్రతిభాపరీక్షలను పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ కళాశాలలో నిర్వ హించారు. కార్యక్రమంలో తెలంగాణ గణితవేదిక టిఎంఎఫ్ అధ్యక్షులు టి.శ్రీనివాస్‌రావు, జనరల్ సెక్రెటరీ శివశంకర్, కోశాధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలవిద్యాధికారి సమక్షంలో ఈపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా నర్సా పూర్ మండలం ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పెద్ద చింతకుంట పాఠశాలకు చెందిన జి.చరణ్‌కు మొదటిస్థానం, రెండవస్థానం జడ్‌పిహెచ్ఎస్ నాగులపల్లి పాఠశాలకుచెందిన కె.సంజయ్, మూడవస్థానం ఇదే పాఠశాల విద్యార్థిని డి.శిరీషకు దక్కింది. అదేవిధంగా తెలుగుమీడియం లో జడ్పిహెచ్ఎస్ బ్రాహ్మణపల్లి పాఠశాలకు చెందిన బి.వైష్ణవి మొదటి స్థానంలో నిలువగా, రెండవస్థానం ఇదే పాఠశాలకు చెందిన పి.మనీషకు, మూడవస్థానంలో జడ్‌పిహెచ్ఎస్ ఉన్నతపాఠశాల కాగజ్‌మద్దూర్‌కు చెందిన పల్లవి దక్కించు కుంది. విజేతలైన విద్యార్థులు ఈనెల 30న నిర్వహించే జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**-ఒకరు మృతి, మహిళకు తీవ్ర గాయాలు**



సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దృశ్యం

**గుమ్మడిదల, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

బొంతపల్లి పారిశ్రామికవాడలోని గ్రాన్యూవల్ పరిశ్రమ గేట్ సమీపంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రాన్యూవల్ పరిశ్రమలో బొగ్గు బాయిలర్ వద్ద లోడింగ్-అన్‌లోడింగ్ పనులు నిర్వహిస్తున్న జెసిబి హఠాత్తుగా రోడ్డుమీదికి రావడంతో ప్రమాదం చోటుచేసుకుంది. అదే సమ యంలో వీరన్నగూడెం గ్రామానికి చెందినవారు స్కూటీపై వెళ్తుండగా జెసిబి స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీనడుపుతున్న యువకుడు ముత్తు విశాల్, తండ్రి శ్రీనివాస్ వయసు(21) అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న మహిళకు తీవ్ర గాయాలు కాగా, ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో పారిశ్రామికవాడ పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదం నెలకొంది. రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా నిలపడమే ప్రధాన కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రహదారిపై వడ్ల సంచులు పెట్టి వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తి అరెస్టు




వివరాలను వెల్లడిస్తున్న దుబ్బాక సిఐ శ్రీనివాస్

**మిరుదొడ్డి, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

రహదారిపై నిర్లక్ష్యంగా వడ్ల సంచులు నిలిపి ఉంచడంతో వాటిని ఢీకొన్న వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 12న అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన మటన్ దుకాణాన్ని నిర్వహించే గజభీంకార్ ఈశ్వర్‌లాల్(48) తన గ్రామం నుంచి రాత్రి అక్బర్‌పేటకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా భూంపల్లి పిహెచ్‌సి సమీపంలో రహదారిపై నలుపురంగు ప్లాస్టిక్ కవర్లతో కప్పబడిన వడ్ల సంచు లను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాధితురాలు అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రహదారిపై నిర్లక్ష్యంగా వడ్ల సంచులను ఉంచి ఒక వ్యక్తి మరణానికి కారణమైన కాపర్ల మైసయ్యపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. సమావేశంలో దుబ్బాక సిఐ శ్రీనివాస్‌తోపాటు ఎస్ఐ వడ్లకొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 మందికి రూ.లక్షా 30వేల జరిమానా

**గజ్వేల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

మద్యం సేవించి వాహనాలు నడిపిన 13మందికి రూ.లక్షా 30వేల జరిమానా విధించడం జరిగిందని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని పలు ప్రాంతాలలో కొన్నిరోజుల క్రితం వాహనాల తనిఖీ నిర్వ హిస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13 మందిని శనివారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి జరిమానా విధించినట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



ఎల్లం మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

**దౌల్తాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్‌తో రైతు మృతిచెందిన సంఘటన మండలకేంద్రమైన దౌల్తా బాద్‌లో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తుమ్మల ఎల్లం(50) రోజూమాదిరిగానే వ్యవసాయపొలం వద్దకు వెళ్ళాడు. పొలం వద్ద బోరు నడవకపోవడంతో స్టార్టర్ వద్దకు వెళ్లి చూడగా ఫీజు వైరు తెగిపోవడంతో అది వేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు వెళ్లి చూడగా అప్పటికే మృతిచెందడంతో కుటుంబసభ్యులకు తెలిపారు. సమా చారం అందుకున్న స్థానిక ఎస్ఐ అరుణ్‌కుమార్ సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు. ఇదిలా వుండగా, అందరితో కలుపు గోలుగా ఉండే రైతు తుమ్మల ఎల్లం విద్యుత్ షాక్‌తో మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రైతు ఎల్లంకు భార్యతోపాటు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## యాప్ బుకింగ్‌తో నాణ్యమైన యూరియా

**మొయినాబాద్ ,డిసెంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌలభ్యం కోసం ఎరువుల పంపిణిలో పారదర్శకత పెంపొందించే లక్ష్యంతో ఫర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా యూరియా ఎరువుల బుకింగ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. ఈనెల 22 నుంచి ప్రయోగాత్మకంగా అమల్లోకి రానున్నట్లు మండల వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. శనివారం మండల ప్రాంగణంలో రైతులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ డిజిటల్ యాప్ ద్వారా ఉన్నటువంటి ఉపయోగాలను తెలిపారు. స్మార్ట్ ఫోన్ ద్వారా ఇంటి నుంచే యూరియా ఎరువులను బుక్ చేసుకోవచ్చున్నారు. మొబైల్ నంబర్, ఓటిపి ఆధారంగా లాగిన్ అయి పట్టాదారు పాస్‌బుక్ నంబర్ నమోదుచేయాలని చెప్పారు. పంట రకం, సాగు విస్తీర్ణం ఆధారంగా అర్హత కలిగిన యూరియా బ్యాగుల సంఖ్యను యాప్ చూపిస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా బుకింగ్ చేస్తే నకిలీ యూరియా, బ్లాక్ మార్కెటింగ్, డీలర్ షాప్‌ల వద్ద క్యూ లైన్లు వంటి సమస్యలు ఉండవని వివరించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సమీప రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయం తీసుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు ఈ డిజిటల్ యూరియా బుకింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో ఏఈవోలు కుమార్, సునీల్‌కుమార్, రైతులు తధితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ


కరీంగూడలో పంపిణీ చేస్తున్న దృశ్యం

**కీసర, డిసెంబరు20, ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కరీంగూడ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం ఎఫ్ఏటిఈ టీం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జమదగ్ని మాట్లాడుతూ ఎఫ్ఏటిఈ ఆర్గనైజేషనన చిన్న సంస్థ అయినా పెద్ద మనసుతో చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు చలికాలంలో ఉపయోగపడే విదంగా స్వెటర్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల,ప్రధానోపాద్యాయులు శ్రీధర్,ఉపాద్యాయులు సుధాకర్, లాస్య, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి,హరిప్రసాద్‌రెడ్డి, ఆర్గనైజేషన్ సభ్యులు సభ్యులు హర్ష,శ్రీ కౌశిత, రిశ్వంత్, సిద్దార్ద్, శరణ్య, దీప్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న అధికారులు

## బాల్యవివాహాలతో అనర్ధాలు తెలుసుకోండి

**దోమ, డిసెంబరు20, ప్రభాతవార్త :** ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరలు నిండిన తరువాత వివాహాలు చేయాలని వికారాబాద్‌జిల్లా లీగల్‌సర్వీసెస్ అథారిటీ అధికారి వెంటేశ్ అన్నారు.శనివారం నాడు దోమ మండల కేంద్రములోని ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు బాలకార్మికులు,పోక్సో చట్టం, బాల్య వివాహ ముక్తభారత్ అవగాహన కార్యక్రమము నిర్వహించారు. వికారాబాద్ జిల్లాలోనిబాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో బాల్యవివాహముక్తుభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆడవారికి 18 నిండక ముందు వివాహం చేస్తె భవిష్యత్తులో గర్భకోశవ్యాదుల బారిన పడిశారిరకంగా ఇబ్బందులు పడుతారనిఅన్నారు.బాల్యవివాహాలు చేయడం చట్టరిత్యా నేరంఅని,వారికిప్రోత్సహించిన వారుకూడ నేరస్తులుగా గుర్తించడము జరుగుతుందని తెలిపారు.చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్1098 ఉపయోగం,సైబర్ నేరాలపై అప్రమత్తత మిషన్,వాత్సల్యపథకం, పోక్సో చట్టం,బేటిబచావోబేటిపడావో,లింగసమానత్వం,సుకన్యసమృద్ధి పథకం,తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర సేవలకోసం 1930,తోపాటు 100 డైల్ హెల్ప్‌లైన్ వంటి కాల్‌సెంటర్‌ల గురించి, వివరించారు.యువతియువకులకు ఉపాది అవకాశాలు పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దోమ మండల విద్యాదికారి వెంకట్,చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ రాజునాయక్,ఐసిడిఎస్ సిబ్బంది శ్రీకాంత్,నరుసమ్మ,సఖి సెంటర్ సిబ్బంది సుమలత,మహిళాసాదికారత కేంద్రబృందం ,ప్రదానోపాద్యాయులు ఆంజనేయులు,విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.

## 25న చేగూర్‌లో మహా పడిపూజ

**నందిగామ, డిసెంబరు 20, ప్రభాతవార్త :**నందిగామ మండలంలోని చేగూరు గ్రామం చెరుకు సర్వోత్తమ్ రెడ్డి ఫామ్ హౌస్ లో ఈ నెల 25 వ తేదీన సాయంత్రం 7 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మికవేత్త చెరుకు సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం అయ్యప్ప దేవాలయంలో గురుస్వామి గిరీష్ నాయర్‌ను ఆహ్వానిస్తూ మొదటి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న అయ్యప్ప భక్తులు, పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింటూ, నవపేట్ శేఖర్, పబ్బే శేఖర్ తదితరులు ఉన్నారు.


గురు స్వామి గిరీష్ నాయర్‌కు ఆహ్వానపత్రం అందజేస్తున్న సర్వోత్తమ్ రెడ్డి

## అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం

**నందిగామ, డిసెంబరు 20, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం త్రిబుల్ ఆర్ బ్రదర్స్ పూజలు చేశారు. ఈ సందర్భంగా నందిగామ మాజీ సింగిల్విండో చైర్మన్ రేగొండ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హరిహర పుత్రుడు అయ్యప్ప ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని భగవంతుని వేడుకున్నారు. అనంతరం స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ పూజల్లో సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు దామోదర్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి,ఆర్ రఘునందన్ రెడ్డి, ఆర్ రమేష్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ , నరేందర్ రెడ్డి, అగ్గి సూరి, బొమ్మ గల్లా నర్సింలు ఉన్నారు.


అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న త్రిబుల్ ఆర్ బ్రదర్స్.

# శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

### నూతన సర్పంచుల హామీ..


ఇన్స్‌పెక్టర్ నర్సయ్యను సన్మానిస్తున్న నూతన సర్పంచ్‌లు

**కొత్తూర్, డిసెంబరు 20, ప్రభాతవార్త;** కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్, మక్తగూడ, మల్లాపూర్ తండాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు చిట్టేడి నరసింహారెడ్డి, బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరథ్ నాయక్ లు శుక్రవారం కొత్తూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నర్సయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ, తమ తమ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడంలో ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఇన్స్పెక్టర్ నర్సయ్య మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి శాంతియుత వాతావరణం కీలకమని అన్నారు. నూతన సర్పంచుల సహకారంతో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్,ఉప సర్పంచ్లు రాములు గౌడ్, శంకర్ నాయక్,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సహకరిస్తా

### పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

**చౌడపూర్ , డిసెంబరు 20, ప్రభాతవార్త :**
పరిగి నియోజకవర్గంలో గెలిచిన సర్పంచులకు అండగా ఉంటూ, గ్రామపంచాయతీల అభివృద్ధికి సహకరిస్తానని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.శనివారం చౌడపూర్ మండల పరిధిలోని వీరాపూర్ గ్రామ నూతన సర్పంచుగా ఎన్నుకోబడిన కె.మధుసూధన్ రెడ్డి, వార్డుమెంబర్లతో కలిసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానించారు.. వీరపూర్ గ్రామపంచాయతీలో 460 కి పైగా మెజార్టీ పొంది సర్పంచ్ గా విజయం సాధించిన మధుసూదన్ రెడ్డిని అభినందించారు. సర్పంచులకు అండగా ఉంటానని గ్రామాల్లో జరగాల్సిన అభివృద్ధి పనులు, ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నించాలని సర్పంచ్లకు ఎమ్మెల్యే సూచించారు. చౌడపూర్ మండలంలో 6 గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేసి, 14 గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషిచేసిన మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు. నాయకులు అనంతరెడ్డి,


నూతన సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

ముజీబ్,బీమయ్య,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసిన షాబాద్ మండల నూతన సర్పంచులు

## నమ్మకాన్ని నిలబెట్టుకోండి

**షాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి సర్పంచులదే కీలక పాత్ర అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిలు అన్నారు. షాబాద్ మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గెలిచిన సర్పంచ్, వార్డ్ మెంబర్ లతో కలిసి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ లను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచులకు వారు శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచ్లుగా మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైతాబాద్ సర్పంచ్ కర్రోల్ల శాంతమ్మ యాదయ్య, అంతారం గ్రామ సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి, కేసారం గ్రామ సర్పంచ్ సుభాష్, పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నరసింహులు, నాగర్ గూడ గ్రామ సర్పంచ్ స్వరూప మహేందర్ గౌడ్, మాజీ సర్పంచ్లు ఎండీ ఖజామియా పటేల్, రవీందర్ నాయక్, ఆంజనేయులు, పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జహంగీర్, రషీద్ పటేల్, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, అశోక్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చాగంటి శ్రీనివాస్, కుమ్మరి బాలయ్య, రహమత్ ఖాన్, కావలి శ్రీరాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు అండగా ఉంటాం

**షాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** నూతనంగా గెలుపొందిన గ్రామపంచాయతీ సర్పంచులకు అండగా ఉంటామని సర్పంచులు గ్రామ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని నూతనంగా గెలుపొందిన పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నర్సింహులు శనివారం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డిని నగరంలో ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం సర్పంచ్ లకు అండగా ఉంటుందని, గ్రామ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని


పోతుగల్ సర్పంచ్ నర్సింహులను అభినందిస్తున్న మధుసూదన్ రెడ్డి

అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకీర్ షరీఫ్, పామేనా భార్గవ్ రామ్, రాజు గౌడ్, శ్రీనివాసులు, పిరాంపల్లి యాదయ్య, రవి నాయక్, తదితరులు ఉన్నారు.

# సూత్రాలు తెలిస్తే గణితం సులభం



జిల్లా పోటీ పరీక్షలకు అర్హత సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు


గణితా ప్రతిభాపాటవ పరీక్షలో ప్రతిభ పత్రాలు అందజేస్తున్న ఎంఇఓ మల్లేశం

**షాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** సూత్రాలు తెలిస్తే గణితం చాలా సులభమని మండల విద్యాధికారి లక్ష్మణ్నాయక్ అన్నారు. శనివారం షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో జెడ్ పి హెచ్ ఎస్ హైతాబాద్(ఇంగ్లీష్) విద్యార్థి కె చైతన్య, జెడ్పిహెచ్ఎస్ సర్దార్ నగర(ఇంగ్లీష్) విద్యార్థి కె వర్షిత, జెడ్పిహెచ్ఎస్ షాబాద్(ఇంగ్లీష్) బాలుర విద్యార్థి పి శివానంద్, జెడ్పిహెచ్ఎస్ (తెలుగు) సర్దార్ నగర్ విద్యార్థి కె అక్షిత, జెడ్ పి హెచ్ ఎస్ సర్దార్ నగర్ (తెలుగు) విద్యార్థి సి హారిణి, జెడ్ పి హెచ్ ఎస్ షాబాద్ బాలికల(తెలుగు) విద్యార్థి ఇ దీక్షయ విద్యార్థులు పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ పరీక్షల్లో గెలిచిన విద్యార్థులు ఈనెల 30న జిల్లా స్థాయి పరీక్షకు అర్హత సాధిస్తారని అన్నారు. అన్ని సబ్జెక్టుల కన్నా గణితం చాలా సులభమని, విద్యార్థులు గణితంలోని సూత్రాలను తెలుసుకుంటే సులభంగా రాణించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు సుశీల, కృష్ణ, టీఎంఎస్ మండల అధ్యక్షుడు ఆనంతరెడ్డి, కార్యదర్శి జయరాజ్, కోశాధికారి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గణితంపై ట్యాలెంట్ టెస్ట్

**మోమిన్‌పేట్. డిసెంబరు 20, ప్రభాతవార్త :** మోమిన్ పేట మండలంలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మోమిన్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం
రెండు 2 నుండి 3 గంటల వరకు మండల స్థాయి గణితా ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ ప్రతిభాపాటవ పరీక్షలో మొదటి స్థానం ముబీనా జడ్పిహెచ్ఎస్ కొల్కొంద, రెండవ బహుమతి శివ కార్తీక్ జడ్పీహెచ్ఎస్ మేకవనంపల్లి, గోవర్ధన్ లు సంయుక్తంగా అందుకోవడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. ఇలాంటి పరీక్షలు నిర్వహించడం వలన వారికి భవిష్యత్తులో ఎలాంటి పోటీ ఉంటుందో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల

## జిల్లా స్థాయికి గణిత ఫోరం పోటీలకు ఎంపిక

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 20, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు గణిత ఫోరం జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం మండల కేంద్రందంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి నట్లు వారు వివరించా రు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదరి గూడకు చెందిన వినయ్ కుమార్, నక్షత్ర, నవీన్ గౌడ్, శ్రీరామ్, పెద్ద ఎల్కిచర్ల ఉన్నత పాఠశాలకు చెందిన భరత్‌తేజ, శ్రీనివాస్‌లు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు సునీత, ప్రకాష్, సురేష్ కుమార్‌రెడ్డి, లక్ష్మణ్, అసర్ణలు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఇఒ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు


సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నిర్మలా ఉపెందర్ రెడ్డి తదితరులు

## సర్పంచ్ నిర్మలకు బిజెపి తీర్థం

**మోమిన్‌పేట్. డిసెంబరు 20, ప్రభాతవార్త :** మోమిన్‌పేట్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతన సర్పంచ్ గా విజయం సాధించిన నిర్మలా ఉపెందర్ రెడ్డి శనివారం బిజెపి అసెంబ్లీ కో-ఆర్డినేటర్ వడ్ల నందు ఆద్వర్యంలో బిజెపి కండువా కప్పి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రతి పథకం, ప్రతి పని కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. నూతన సర్పంచ్ లు భాజాపా పార్టీలో చేరి కండువా వేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపెందర్ రెడ్డి తో పాటు ఆ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహా..ఏమి రుచిరా!

### పాఠశాలలో చిన్నారుల చేతి వంట

**మోమిన్‌పేట్. డిసెంబరు 20, ప్రభాతవార్త :** ఫుడ్ ఫేస్ట్ కార్యక్రమం


ఫుడ్ ఫేస్ట్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యాధికారి మల్లేశం

నిర్వహించడంలో విద్యార్థులు పాల్గొని భోజనం వడ్డించి వారి ప్రతిభ చాటుకున్నారని మోమిన్ పేట్ మండల విద్యాశాఖాధికారి మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఫుడ్ ఫేస్ట్ గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థుల ఇందులో భాగంగా ఆహారం యొక్క ప్రాధాన్యత మరియు వివిధ ఆహార పదార్థాలలో ఉండే పోషక పదార్థాల ు గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు వివిధ రకాల పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల ు ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. తల్లిదండ్రులు కూడా పాల్గొని వారి ప్రతిభ ు గుర్తించి, ఇలాంటి అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు ఫుడ్ ఫేస్ట్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశంతో పాటు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి, ఉపాధ్యాయులు అ ంరాధ, జ్యోతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

### రైతు సేవా సహకార సంఘం అధికారిగా...

## బాధ్యతలు చేపడుతున్న ఆనంద్ రావు

**మేడ్చల్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** మేడ్చల్ మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలో గల రైతు సేవా సహకార సంఘం ప్రత్యేక అధికారిగా ఆర్ ఎమ్ వీ ఆనంద్ రావు బాధ్యతలు స్వీకరించారు సంఘం పాలకవర్గ పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. అందులో భాగంగా పూడూరు సంఘానికి అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను ప్రత్యేక అధికారిగా నియమించడంతో ఆయన శనివారం సంఘం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు .ఈ కార్యక్రమంలో సంఘం సిబ్బంది పాల్గొన్నారు.



## పిహెచ్‌సి ప్రత్యేక అధికారిగా ఈశ్వరయ్య

**కీసర,డిసెంబరు 20, ప్రభాతవార్త :** కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక అధికారిగా మేడ్చల్ జిల్లా సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రర్‌గా బాధ్యతలు నిర్వ హిస్తున్న కడుపొల్ల ఈశ్వరయ్యను ప్రభుత్వం కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక అధికారిగా నియమించబడ్డారు.శనివారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ మాజీ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి,సెక్రటరీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.


బాధ్యతలు తీసుకుంటున్న ఈశ్వరయ్య

## ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### ..బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

పెద్దేముల్, డిసెంబరు 20, ప్రభాతవార్త: ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారకరామరావు అన్నారు. శనివారం హైద్రాబాద్‌లో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అధ్వర్యంలో పెద్దేముల్ గ్రామ నూతన సర్పంచ్ డివై నర్సిములు, ఉపసర్పంచ్ డివై ప్రసాద్‌లు కేటిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేటిఆర్ కూడా వారినిసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ గ్రామంలోని మౌళిక సదుపాయల కోసం సర్పంచ్ పంచాయతీ పాలకవర్గంతో కలిసి కృషిచేయాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కేటిఆర్‌ను కలిసిన వారిలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్ తదితరులు ఉన్నారు.


కేటిఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే, సర్పంచ్ తదితరులు

## గుండె పోటుతో లారీ డ్రైవర్ మృతి

**నందిగామ, డిసెంబరు 20, ప్రభాతవార్త :**నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో జాలు(36) లారీ డ్రైవర్ గుండెపోటుతో చెందారని మృతి గ్రామస్తులు తెలిపారు. ఇన్ముల్ నర్వ శివారులో పి ఎన్ జి పరిశ్రమ నుండి హైదరాబాద్ వైపు బయలుదేరిన జాలు మార్గమధ్యలో రంగాపూర్ కు చేరుకోగానే అతని బాడీ సహకరించలేదు. పక్కన లారీని నిలిపి వైద్య చికిత్స కోసం రంగపూర్ లో ఉన్న ఓ క్లినిక్ వద్దకు వచ్చాడు. డాక్టర్ కనిపించకపోవడంతో ఫోన్ చేశాడని, ఆ సమయంలో తన గదిలో టిఫిన్ చేస్తున్నట్లుగా అక్కడున్న వారు చెబుతున్నారు. డాక్టర్ వచ్చేలోగా కుప్పకూలి పడి ఉండగా స్ట్రోక్ వచ్చిందేమో అనుకొని సిపిఆర్ చేసిన ఫలితం కానరాలేదన్నారు. ఈ సంఘటన విషయమై అక్కడే ఉన్న రంగాపూర్ కాంగ్రెస్ సీనియర్ నేత నవపేట్ రవీందర్ గౌడ్, మరికొందరు పోలీసులకు సమాచారం ఇచ్చి, అంబులెన్స్ ను రప్పించి మృత దేహం షాద్నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన విషయమై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నారాయణఖేడ్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలపరిధిలోని మాధ్వార్‌తాండ గ్రామసర్పంచ్ సర్దార్ కుటుంబసభ్యులతో కలిసి కొండాపూర్ హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజాకార్యక్రమాల అనంతరం సంగ్రామ్ మహారాజును కలిసి శాలువాతో సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. సర్పంచ్‌వెంట వెంకటాపూర్‌గ్రామ వివిధవార్డుల సభ్యులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో కాంస్య పతకాన్ని గెలిచిన అశ్విక




కరాటేలో కాంస్య పతకాన్ని అందుకున్న అశ్విక

**సదాశివపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జాతీయ కరాటేపోటీలలో తెలంగాణ రాష్ట్రానికి మూడు కాంస్య పతకాలు, ఒక సిల్వర్ పతకం లభించాయి. ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఇండోర్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ అండర్14లో తెలంగాణ రాష్ట్రం నుండి 20మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలంగాణ రాష్ట్ర జెకెవి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శంకర్‌గౌడ్ వార్త ప్రతినిధికి తెలిపారు. ఈపోటీలలో సదాశివపేట మండలం తిమ్మన్నగూడెం గ్రామానికి చెందిన అశ్వికకు కాంస్యపతకం లభించింది. అలాగే రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరికి కాంస్యపతకం, ఒకరికి సిల్వర్‌పతకం లభించాయని శంకర్‌గౌడ్ తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చి గెలుపునకు కృషిచేసిన పూజ, అనూషలకు మేనేజర్ దత్తాత్రేయచారికి, తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయస్థాయికి తీసుకువెళ్లిన శంకర్‌గౌడ్‌కు తెలంగాణ రాష్ట్ర క్రీడా విభాగం ఎంతో రుణపడి ఉందని క్రీడాభిమానులు వారికి ధన్యవాదాలు తెలిపారు. సదాశివపేటలోని విజ్ఞాన్ మోడల్ స్కూల్‌లో చదువుతున్న అశ్విక కొద్దిరోజుల క్రితం మోమిన్‌పేట్ మండలంలోని మేకవనంపల్లిలో జరిగిన పోటీలలో బంగారుపతకాన్ని సాధించింది. జాతీయస్థాయి పోటీలలో గెలిచిన అశ్వికకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనిగిరి అనురాధ శంకర్‌తోపాటు ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు విద్యార్థినీవిద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ఇంతటి విజయాన్ని సాధించిన అశ్వికను స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.

## కానుకుంట సర్పంచ్‌కి సన్మానం



ఇప్ప పెంటారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
కానుకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా ఎన్నికైన ఇప్ప పెంటారెడ్డిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ దంపతులు ఘనంగాసన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కానుకుంట గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధించడం చారిత్రాత్మకమని అన్నారు. గ్రామప్రజల విశ్వాసం, కార్యకర్తల అంకితభావం వల్లే ఈవిజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ విజయంతో కానుకుంట గ్రామం ఇకపై కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారిందని స్పష్టంచేశారు. గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ ఇప్ప పెంటారెడ్డికి ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇప్ప అవినాష్‌రెడ్డి, కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య జీవితంలో గణితం చాలా ముఖ్యమైనది

-మండల విద్యాధికారి సైదులు



విద్యార్థులకుప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి గణితం చాలా ముఖ్యమైనదని జగదేవ్‌పూర్ మండల విద్యాధికారి సైదులు అన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత ప్రతిభాపరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈవో సైదులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు గణిత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతిభాపరీక్షలో ప్రథమస్థానంలో కెజిబివి విద్యార్థిని నిలువగా, ద్వితీయ స్థానంలో తీగుల్ ప్రభుత్వపాఠశాల, తృతీయస్థానంలో గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిలువగా, వారిని అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని గణిత ఉపాధ్యాయులు సిహెచ్. వెంకట్రాంరెడ్డి, వి.విమలాకర్, టి.సత్యం, ఎండి.షకీల్, పర్శరాములు, కె.ప్రభాకర్, శైలజ, రజిత, లక్ష్మయ్య, లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పోషకాహార దినోత్సవం




పదార్థాలు, కూరగాయలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**మర్కూక్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
ప్రతినెల పాఠశాలలో నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా మండలపరిధిలోని పాములపర్తి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం ప్రత్యేకంగా పోషకాహార దినోత్సవం నిర్వహించారు. ఏకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సహకారంతో ఏర్పాటుచేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 7,8,9 తరగతుల విద్యార్థులు స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులను సేకరించి వాటిని పాఠశాల వేదికపై అలంకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, సైదులు, కృష్ణవేణి, సంతోష్, నవనీత, విశ్వరూపిణి, చంద్రశేఖర్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెర్ప్ కార్యకలాపాలలో జిల్లాను మొదటి వరసలో నిలపాలి

-శ్రీనిధి రుణాల రికవరీలో అలసత్వం చేయవద్దు
-నెలాఖరులోగా రికవరీ పూర్తి చేయాలి
-జిల్లా కలెక్టర్ హైమావతి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సెర్ప్ కార్యకలాపాలలో జిల్లాను మొదటి వరసలో నిలిపేందుకు అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖపైన డిపిఎం,ఎపిఎం, సిసి ఇతరత్రా అధికారులతో సెర్ప్ కార్యకలాపాలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో శ్రీనిధి రుణాల రికవరీలో ఎపిఎంలు, సిసిలు ఉదాసీన వైఖరిని విడనాడి, రికవరీపై ప్రధానంగా దృష్టి సారించి, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాల రికవరీ వసూలు వందశాతం చేయాలన్నారు. జిల్లాలో శ్రీనిధి రుణాల రికవరీలో అలసత్వం చేయకుండా నెలాఖరులోగా రికవరీ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, అదనపు డిఆర్డిఓ సుధీర్, శ్రీనిధి రీజనల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, డిపిఎంలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



సైబర్ నేరాలపై పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్సై వినయ్‌కుమార్

**జహీరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కె. వినయ్ కువర్ అన్నారు. శనివారం ఆయన సిబ్బందితో కలిసి కొన్ని సైబర్ నేరాలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేశారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. అందులో ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ తాము పోలీసులమని, సిబిఐ లేదా కస్టమ్స్ అధికారులమని చెప్పి వాట్సాప్ వీడియో కాల్స్ చేస్తారన్నారు. మీపేరు మీద అక్రమపార్శిల్స్ వచ్చాయని భయపెట్టి మిమ్మల్ని కెమెరా ముందు ఉండమని ("డిజిటల్ అరెస్ట్") కోరుతారన్నారు. కరెంట్ బిల్లు చెల్లించలేదని, బ్యాంక్ కెవైసి అప్‌డేట్‌చేయాలని వచ్చే మెసేజ్‌లలోని లింక్‌లను క్లిక్ చేయవద్దన్నారు. అవి మీఫోన్‌ను హ్యాక్‌చేసే ప్రమాదం ఉంటుందన్నారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, మొదటి 12 గంటలు చాలా కీలకం అని వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. వెంటనే మీ బ్యాంక్ అధికారులకు సమాచారం అందించి ఖాతాను నిలిపివేయాలన్నారు. ఈనేపథ్యంలో ప్రజలు పై అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

## విద్యావ్యవస్థ ప్రైవేటీకరణకు బిజెపి కుట్ర

-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జోగిపేటలో నిరసన




జోగిపేటలో నిరసన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**జోగిపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేసే కుట్రలో భాగంగానే కేంద్రప్రభుత్వం వికసిత్ భారత్ శిక్ష అధిక్షిక్ బిల్లును కేంద్ర కేబిన్ అమోదించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేశ్ ఆరోపించారు. ఇందుకు వ్యతిరేకంగా శనివారం జోగిపేటలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లుతో పేదలకు విద్య మరింత భారమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. వెంటనే కేంద్రప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, లక్ష్మన్, సాయి, రాము, వర్షిత, నేహా, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు జాతీయ అవార్డు గ్రహీత రామరాజుకు ఆహ్వానం

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
భద్రాచల దేవస్థానంలో ఈనెల 30వ తేదీన కన్నులపండుగగా జరిగే ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) ఉత్సవాలకు గజ్వేల్‌పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్తసమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానాన్ని పంపింది. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంవారు తాను చేస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను గుర్తించి మా సంస్థకు ముక్కోటి ఏకాదశి ఆహ్వానపత్రికను పంపడం చాలా ఆనందంగా ఉందన్నారు. రామనామమే ప్రాణమని నమ్మి ప్రతి భక్తునిచే రామకోటి వ్రాయిస్తున్న తమ సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం ఆహ్వాన పత్రికను పంపడం మాభక్తికి నిదర్శనం అన్నారు.

## నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

**వెల్దుర్తి, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
ఆదివారం వెల్దుర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని షేరి, చర్లపల్లి, ఎలుకపల్లి, ఆరెగూడెం, బస్వాపూర్, పంతులుపల్లి, వెల్దుర్తి గ్రామాల్లో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ పెంట్యా నాయక్ తెలిపారు.

## విద్యాధరి క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు

**వర్గల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రంలో శనివారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదపండితులు తెల్లవారు ఝూమున అమ్మవారికి విశేష అభిషేకాలు, అలంకరణ, ప్రత్యేక పూజలు, చండీహోమం, లక్షపుష్పార్చన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీని సంసిద్ధం చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులకు షీటీమ్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ దామోదర్

**మర్కూక్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మర్కూక్ ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షీటీమ్ విధివిధానాలపై, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు తదితర వాటిపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్, షీటీమ్ ఇంచార్జ్ ఏఎస్ఐ శ్రీరాములు మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులకు షీటీమ్ ఎలా రక్షణ కల్పిస్తుందో వివరించారు. ఆపదలో ఉన్నప్పుడు 100కు డయల్ చేయాలని లేదా సిద్దిపేట షీటీమ్ నెం.8712667434కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్‌సభ్యులు కె.రామచంద్రారెడ్డి, మహేష్, శ్యామల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుకింగ్ యాప్ ద్వారానే యూరియా అమ్మకాలు ప్రారంభం...

-జిల్లా వ్యవసాయశాఖ అధికారి దేవ్‌కుమార్



యాప్ గురించి సూచనలు ఇస్తున్న అధికారి దేవకుమార్

**రామాయంపేట, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
రేపటినుండి రైతులు, డీలర్లు ఫర్టిలైజర్ (యూరియా)ను బుకింగ్ యాప్ ద్వారానే కొనుగోలుచేయాలనీ జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ తెలిపారు. శనివారం రామాయంపేట వ్యవసాయ సహాయక సంచాలక కార్యాలయంలో మొబైల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు అనగా 20.12.2025 నాడు యూరియా యాప్‌ను లైవ్ చేయడం జరుగుతుంది. మీ మొబైల్‌ను వుపయోగించి మీ ఇంటి నుండే యూరియా బుకింగ్ అప్లికేషన్ సులభంగా లాగిన్ అవ్వొచ్చు అని అన్నారు. జిల్లా లోని రిటైలర్ల వారీగా అందుబాటులో వున్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్‌ను ఎవరైనా తనిఖీ చేయవచ్చునని, యూరియా బుకింగ్‌ను పూర్తిచేయడానికి పట్టా భూ యజమానులు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు నాన్‌పట్టా/ఎన్‌డిఎస్ రైతులు, కౌలుదారులు మాత్రమే అర్హులని దేవ్‌కుమార్ తెలిపారు.

## శనగపంట యాజమాన్య పద్ధతులపై అవగాహన

**జగదేవ్‌పూర్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
జగదేవ్‌పూర్ మండలపరిధిలోని అలిరాజపేటగ్రామంలో శనివారం తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం సిద్దిపేట ఆధ్వర్యంలో రైతులకు శనగపంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పల్లవి మాట్లాడుతూ శనగపంటలో వచ్చే ఎండుతెగులు, పచ్చపురుగు, రబ్బరుపురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ ఎల్లేష్, వ్యవసాయ విస్తరణాధికారి శరణ్య, గ్రామరైతులు పాల్గొన్నారు.

# పాత గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్



బిల్లు ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్/కొమురవెల్లి, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యంచేస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన జి రామ్ జి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని తక్షణమే బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు సెంటర్‌లో పార్లమెంటులో కొత్తగా ప్రవేశపెట్టిన ఉపాధిహామీ బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లుప్రతులను దగ్ధం చేశారు. కార్య క్రమంలో సిపిఎం నాయకులు చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, మామి డాల కనకయ్య, రవీందర్, కొండం సంజీవ్‌కుమార్, బత్తుల అభిషేక్‌భాను, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**
వ్యవసాయ కార్మికులకు, పేదలకు నష్టంచేసే జి రామ్ జి ఉపాధి బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను కొమురవెల్లిలో దగ్ధంచేసి నిరసనతెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, ఆరుట్ల రవీందర్, తాడూరి నరేష్, తాడూరి ప్రశాంత్, మల్కాని కనకయ్య, ఎండి.గోరేమియా, తాడూరి ప్రవీణ్, తాడూరి భరత్‌కుమార్, నీల ప్రవీణ్, చింతల అజయ్ పాల్గొన్నారు.

## చిన్నకోడూరు నూతన సర్పంచ్ ఉపసర్పంచ్‌కు ఘన సత్కారం



నూతనసభ్యులను సత్కరిస్తున్న మాలకుల సంక్షేమ సంఘసభ్యులు

**చిన్నకోడూరు, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
చిన్నకోడూరు నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ కర్నె కన్నారెడ్డి, వార్డు సభ్యులు పిట్ల ప్రేమ్‌చందు, తడకమడ్ల శ్రీకాంత్, మిట్టపల్లి సవితరాంబాబులను చిన్నకోడూరు మాలకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, మాలకుల సంక్షేమసంఘం సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

**ముదిరాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో...**
చిన్నకోడూరు నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ కన్నారెడ్డిలను ముదిరాజ్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్, చెరుకు పెద్దులు, కోరబోయిన శ్రీనివాస్, అంబటి కనకయ్య, దయ్యాల మల్లేష్, కొత్త బాలరాజు, రాగిరి కనకయ్య, కోరబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు

-మండల విద్యాశాఖ అధికారి మనీల



బహుమతులు అందజేస్తున్న ఎంఈవో మనీల

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తును అనుభవించవచ్చని మండల విద్యాశాఖ అధికారి బండారి మనీల అన్నారు. శనివానం హుస్నాబాద్ మండలంలో 10వతరగతి చదువుతున్న విద్యార్థులకు టిఎమ్ఎఫ్ ఆధ్వర్యంలో మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మ్యాథ్స్‌లో ప్రతిభచూపిన విద్యార్థులు జీవితంలో మంచిస్థానంలో ఉంటారని, ప్రతివిద్యార్థి ఉన్నతశిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డితో కలిసి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యకమానికి టిఎమ్ఎఫ్ మండల అధ్యక్షులు కొత్తపల్లి మహేందర్ అధ్యక్షత వహించగా గణిత ఉపాధ్యాయులు సుభాష్, శ్రీనివాస్, శ్రీనివాస్, లత, రమాదేవి, నీలిమ, శివ కుమార్, రజితతోపాటు తదితరులు ఉన్నారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి

-బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్



మాట్లాడుతున్న రవిందర్‌గౌడ్

**హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీలలో సోలార్‌విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని బిఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్‌చేశారు. శనివారం పట్టణకేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతికి, రైతుల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తుంది కానీ గ్రామపంచాయతీల వీధిదీపాలకు, తాగునీటి పంపుసెట్లకు ఉచితవిద్యుత్తు అందివ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. రాష్ట్రంలో కరెంటుబిల్లులు కట్టలేక గ్రామపంచాయతీ వ్యవస్థ ఇబ్బందులు పడుతుందని, మొత్తం గ్రామపంచాయతీలకు నెలకు 50100 కిలోవాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని, రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలకు సోలార్‌విద్యుత్ ప్లాంట్‌లు ఏర్పాటుచేస్తే గ్రామ పంచాయతీలు ఆర్థికంగా కోలుకుంటాయని వివరించారు. ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచన చేసి గ్రామ పంచాయతీలకు సోలార్‌విద్యుత్ ప్లాంట్లను అమర్చి ఆదుకోవాలని కోరారు.

## వాసవి క్లబ్‌కు ఉత్తమ రీజియన్ చైర్మన్ అవార్డు



ఉత్తమ చైర్మన్‌గా అవార్డు అందుకుంటున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్ ఐకాన్ అవార్డ్సు ఫంక్షన్ హైదారాబాద్‌లోని శంషాబాద్ వైష్ణ కన్వెన్షన్‌లో నిర్వహించగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్‌లో ఉన్న అన్ని క్లబ్‌లలో సిద్దిపేట వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పుల్లూరి శశాంక్‌కు ఉత్తమ రీజియన్ చైర్మన్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఏరుకుల రామకృష్ణ చేతుల మీదుగా శశాంక్‌కు ఉత్తమ రీజియన్ చైర్మన్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ, ఈయేడు ఉత్తమ రీజియన్ చైర్మన్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు రావడానికి సహకరించిన వాసవిక్లబ్ ప్రతినిధులు గంప శ్రీనివాస్, గంప కృష్ణ మూర్తి, పుల్లూరు శివకుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 22, 23 తేదీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్‌వి.కృష్ణారావు తెలిపారు. రెండురోజులపాటు జరిగే ఈక్రీడా పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 ప్రభుత్వ, 4 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలనుండి సుమారు వెయ్యిమంది విద్యార్థులు పాల్గొననుండగా వారికితోడుగా సుమారు 200మంది అధ్యాపకులు, సిబ్బంది హాజరుకానున్నట్లు తెలిపారు. ఈక్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.